బోథ్ ఎస్ఐగా ప్రవీణ్

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్

బోథ్, ఆగస్టు 20 : బోథ్ ఎస్ఐ ఎల్ ప్రవీణ్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న రాము నిజామాబాద్ జిల్లా ఎర్గట్లకు బదిలీపై వెళ్లారు. నిజామాబాద్‌లో పని చేస్తున్న ప్రవీణ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 20 : ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. మంగళవారం ఇంద్రవెల్లిలోని ఎస్సీ వసతి గృహం, కేజీబీవీని తనిఖీ చేశారు. వసతి గృహాలతో పాటు సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో సమీర్‌హైమద్, ఇంద్రవెల్లి జీపీ ఈవో సంజీవరావ్, బీసీ గంగారాం, జీపీ సిబ్బంది నారాయణ ఉన్నారు.

రెండో విడుత ఏకరూప దుస్తులు అందజేత

దస్తురాబాద్, ఆగస్టు 20 : దస్తురాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వచ్చిన రెండో విడుత ఏకరూప దుస్తులను కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్, హెచ్ఎం కోట వేణులకు ఐకేపీ ఏపీఎం గంగాధర్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, కొమురయ్య, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీలు ఉదయ్, జగన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల తనిఖీ

ఉట్నూర్, ఆగస్టు 20: విద్యార్థులు కళాశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ మోసిన్, అధ్యాపకులు ఉన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 20 : లింగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో రవీందర్ తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ మోసిన్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

PUBLIC NOTICE

All the general public here by informed that Sri.Masood Ahmed S/o. Mohammed Meeran, Occ: Business, R/o. H.No.3-1-139, Bangala Galli, Bhainsa town, Dist. Nirmal. Intended to deposit his title deeds of the over the property of the tiled house No.3-1-130/2 (Assessment No.109600 2057), total admeasuring area 382.37 Sq.feet=42.48 Sq.yards=35.52 Sq. meters, situated at Bangala Gally - Bhainsa, under the limits of Municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: road, West: house of Abdul Hameed, North: Passage, thereafter house of Abdul Majeed, South: House of Liyaqat Bi. At Present **Sri. Masood Ahmed S/o. Mohammed Meeran** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of small & medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate Shastrinagar South, Nirmal, Cell:9959298938

సమయపాలన పాటించని సిబ్బంది

ఖాళీగా ఉన్న తహసీల్దార్ కుర్చీ

పెంబి, ఆగస్టు 20: పెంబిలోని తహసీల్ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు నమస్తే తెలంగాణ తహసీల్ కార్యాలయాన్ని సందర్శించగా ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు పుండలిక్, అశోక్ విధులకు హాజరుకాగా వీరిని వివరాలు కోరగా ఇద్దరు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు కలెక్టరేట్‌లో సమావేశంలో పాల్గొన్నారని, డీటీ కోశగుట్ట ఆశ్రమ పాఠశాలను సందర్శించడానికి వెళ్లారని, తహసీల్దార్ గారు వస్తున్నట్లు తెలిపారు. రైతులు రుణమాఫీ కాలేదని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చినప్పటికీ లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్‌కు ఇచ్చి వెళ్లారు. రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొనసాగుతున్న జూడాల నిరసనలు

ఎదులాపురం, ఆగస్టు 20 : కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనను నిరసిస్తూ రిమ్స్ జూడాలు ప్రారంభించిన ఆందోళనలు ఏడో రోజుకు చేరాయి. మహిళలపై ఎవరైనా లైంగికదాడికి యత్నం, వేధింపులకు పాల్పడినట్లయితే ఆత్మరక్షణ ఎలా చేసుకోవాలో వివరిస్తూ మంగళవారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలపై మసులుకునే విధానం, మహిళలకు రక్షణ గౌరవం ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రిమ్స్ జూడ అధ్యక్షుడు సందీప్ చారి, జూడాలు కారుణ్య, అన్వేశ్, మౌనిక, రాజు, పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న జూడాలు

రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్‌కుమార్ గెలుపు

సంబురాల్లో పద్మశాలీ సంఘం నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 20 : పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్‌కుమార్ 13వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఇందుకు సహకరించిన జిల్లా సంఘం కులబాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా వళ్ళకాటి రాజ్‌కుమార్ గెలుపొందిన సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్‌లోని కొండాలక్ష్మణ్ బాపూజీ చౌక్‌లో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు బాస దత్తు, కుర్ర నరేశ్, కాసర్ల శ్రీనివాస్, రమేశ్ ,బండ సునీల్ పాల్గొన్నారు.

చోరీ కేసులో మరో నిందితుడి అరెస్ట్

భైంసా, ఆగస్టు 20 : భైంసాలోని ద్వారకానగర్, నేతాజీనగర్‌లో జూన్‌లో రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడిన కేసులో మరో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ అవినాశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. జూన్ 9వ తేదీన మహారాష్ట్రకు చెందిన కౌతేకర్ రాజుతో పాటు మరో ఇద్దరు బైక్‌పై వచ్చి పట్టణంలోని పార్డి (బీ) బైపాస్ రోడ్డు సమీపంలోని ద్వారకానగర్‌కు చెందిన సుంకరి వినయ్ కుమార్, నేతాజీ నగర్‌కు చెందిన బాబోల్ల రమేశ్ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఈ కేసులో ఇటీవల కౌతేకర్ రాజును అరెస్టు చేయగా మరో నిందితుడు రాజు లక్ష్మణ్ దోత్రేను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ వెల్లడించారు. ఈ మేరకు అతని వద్ద నుంచి ఒక బైక్‌తో పాటు రూ. 2.01 లక్షల నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడిని సైతం త్వరలోనే పట్టుకుంటామన్నారు. నిందితుని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పట్టణ సీఐ రాజారెడ్డి, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుళ్లను ఏఎస్పీ అభినందించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

ఎదులాపురం, ఆగస్టు 20 : ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని తాటిగూడ కాలనీకి చెందిన ఆడెపు శంకర్ ఈ నెల 11వ తేదీన ఇంటి నుంచి వెళ్లగా ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబీకులు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో 12వ తేదీన ఫిర్యాదు చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆదిలాబాద్‌లోని రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రాంతంలో స్థానికులు మృతదేహాన్ని గమనించి సమాచారం అందించారు. అయితే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టగా మృతి చెందిన వ్యక్తి ఇటీవల అదృశ్యమైన ఆడెపు శంకర్‌గా గుర్తించారు. ఈ మేరకు కుటుంబీకులకు సమాచారం అందించారు.

ఐదు తులాల బంగారం చోరీ

తాంసి, ఆగస్టు 20 : ఈదుల్లాసావర్గాం గ్రామంలో పట్టపగలే ఐదు తులాల ఆరు గ్రాముల బంగారం చోరీ అయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. సావర్గాం గ్రామానికి చెందిన జంగువార్ అశ్విని శనివారం తన బంగారు ఆభరణాలను ఇంటి వద్ద ఉంచి పని నిమిత్తం ఊరికి వెళ్లి తిరిగి వచ్చింది. సోమవారం పండుగ పూట తన బంగారం ఆభరణాలను బ్యాగులో చూడగా కనబడలేదు. దీంతో పోలీసులకు మంగళవారం సమాచారం అందించగా ఘట నా స్థలాన్ని వారు పరిశీలించారు. ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీ జరిగి ఉంటుందని దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివరాం తెలిపారు.

అన్నాభావు సాఠే సేవలు చిరస్మరణీయం

భైంసాటౌన్, ఆగస్టు 20 : అన్నాభావు సాఠే సేవలు చిరస్మణీయమని ముథోల్ ఎమ్మెల్యే రామరావుపాటిల్ అన్నారు. అన్నాభావు సాఠే జయంతి సందర్భంగా వానల్‌పాడ్ గ్రామంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

భైంసా, ఆగస్టు 20 : చింతలబోరి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు రూ.39 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరయ్యాయి. మంగళవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో భైంసా మండల నాయకులు పండిత్ పటేల్, గోపాల్ సర్దా, మహేశ్, వినోద్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 20 : ఖాతాదారులకు బ్యాంకులు అందిస్తున్న ఇన్సూరెన్స్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. నిర్మల్‌లోని గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన పడిగెల అరుణ్ ప్రమాదవశాత్తు మరణించగా నిర్భయ సేవింగ్ ఖాతాపై ప్రమాద బీమా సౌకర్యం ద్వారా మంజూరైన రూ. లక్ష చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచి ఇన్‌చార్జి స్వాతి, రవి కిరణ్ పాల్గొన్నారు.

రైతుల అసంతృప్తి

నార్నూర్, ఆగస్టు 20 : చాలా మంది రైతులకు రూ.2లక్షల లోపు రుణమాఫీ వర్తించకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గాదిగూడలోని రైతు వేదికలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించారు. దీంతో గతంలో రైతు బంధు ప్రతి రైతుకు అందించారని, రుణమాఫీ పేరుతో రైతులను సీఎం రెవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని గిరిజన రైతులు చర్చించుకున్నారు.

రైతులపై నాన్‌బెయిలెబుల్ కేసులు పెట్టడం సరికాదు

మాట్లాడుతూన్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఆగస్టు 20 : రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేకంగా రైతులు నిరసనలు చేపడుతున్నారని, కానీ వారిపై ప్రభుత్వం నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టడం సరికాదని మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లో అఖిల పక్షం రైతు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయా రైతు, పార్టీల నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పిందన్నారు. రుణమాఫీ కాని రైతులు బాధతో సీఎంకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడితే వారిపై నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల పక్ష రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, గోవర్ధన్, పోశెట్టి, ఆయా పార్టీలు, సంఘాల నాయకులు దర్శనల మల్లేశ్, కిరణ్, జగన్, వెంకటనారాయణ, సచిన్ పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీని కలిసిన మాజీ మంత్రి

ఎదులాపురం, ఆగస్టు 20: ఆదిలాబాద్ జిల్లా అఖిల పక్షం ఆధ్వర్యంలో మాజీ మంత్రి జోగు రామన్న జిల్లా రైతులు ఎదుర్కొంటున్న రుణమాఫీ సమస్యలపై కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలాంను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేశా రు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ తో పాటు కలెక్టర్‌కు వివరించారు. రైతులకు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. కొంతకాలంగా రైతులు చేను పనులు మానేసి బ్యాంకుల చుట్టూ రుణమాఫీ కోసం ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ రుణమాఫీలో కొంత వరకు చిన్నపాటి లోపాలు తలెత్తాయని త్వరలో వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బండి దత్తాత్రి, వెంకట్ నారాయణ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జగన్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రైతు నాయకులు రమేశ్, లోకారి పోశెట్టి, మార్కెట్ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, యాసం నర్సింగ్, సతీశ్ పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న సమత ఫౌండేషన్ చైర్మన్

అనాథ బాలిక దుర్గకు చెక్కు అందజేస్తున్న సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్

తానూర్, ఆగస్టు 20: బెల్ తరోడా గ్రామంలో తల్లి, తండ్రిని కోల్పోయి అనాథగా మారిన 12 ఏళ్ల బాలిక దుర్గకు పలువురు దాతలు అండగా నిలిచారు. తల్లి అంత్యక్రియల కోసం కూతురు దుర్గ భిక్షాటన చేసిందన్న కథనం చదివి సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ చలించి మంగళవారం అనాథ బాలిక దుర్గ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.25వేల చెక్కును అందజేశారు. బాలిక చదువు కోసం ఎల్లప్పుడు సహాయసహకారాలు అందించడంతో పాటు ఆరోగ్యం కోసం అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. వారి వెంట సమత ఫౌండేషన్ ఆర్గనైజర్ సాహెబ్‌రావ్, సీఈవో అనిల్, పీఆర్‌వో క్రాంతి, లక్ష్మణ్, సాయినాథ్‌పవార్, దేవీదాస్, మధుపటేల్, దేవేందర్, సమత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

ఉచిత విద్యను అందిస్తాం

అనాథ బాలిక దుర్గకు పదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు హాస్టల్‌లో చేర్చుకుంటామని వికాస్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ నిమ్మ రవీనా అన్నారు. బెల్ తరోడా గ్రామానికి వెళ్లి అనాథ బాలిక దుర్గను కలిసి ఓదార్చి, మనోధైర్యాన్ని అందించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ గోప సాయినాథ్, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ రత్నశేఖర్, ప్రిన్సిపాల్ గాంధారి రాజన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిర్మల్ అర్బన్, ఆగస్టు 20 : తానూర్ మండలం బెల్ తరోడా గ్రామానికి చెందిన దుర్గ తల్లి ఇటీవల మరణించి అనాథగా మారడంతో నిర్మల్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు. మంగళవారం చిన్నారిని పరామర్శించి రూ.12 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దుర్గకు ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు వరదెల్లి మహేశ్, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డెంగ్యూ కేసులు నియంత్రించేందుకు చర్యలు

ఎదులాపురం, ఆగస్టు 20: జిల్లాతో పాటు ఆదిలాబాద్ మున్సిపాలిటీలో డెంగ్యూ కేసులను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో కృష్ణ అన్నారు. అర్బన్ డెంగ్యూ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తొలి రోజు 10వ వార్డు పరిధిలోని రాంనగర్‌లో వ్యాధులపై అవగాహన కల్పించారు. కాలనీలోని మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. అనంతరం స్ప్రే చేయించారు. జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, వైద్యారోగ్య, మెప్మా ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

ఎదులాపురం, ఆగస్టు 20 : కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ వరద బాధితులకు అండగా ప్రతి ఒక్కరూ నిలబడాలని ఏఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ కోరారు. వాయనాడ్ వరద బాధితుల సహాయార్థం మంగళవారం ఆదిలాబాద్‌లోని నేతాజీ చౌక్‌లో దుకాణాలు తిరుగుతూ విరాళాలు సేకరించారు. అనంతరం సిర్ర దేవేందర్ మాట్లాడుతూ తమ వంతుగా విరాళాలు సేకరించి వాయనాడ్ బాధితులకు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గాజేందుల రాజు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, ఆగస్టు 20: ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా స్కాలర్‌షిప్ కోసం ఈ-పాస్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి సునీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8886976630 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణను విజయవంతం చేయండి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 20: ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 20 నుంచి వచ్చే నెల 18వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. నాయకులు శ్రావణ్ రెడ్డి, గాజుల రవి కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325792-All

PASSPORT MISSING

I, **SHAHEDA BEGUM W/o. MOHAMMED ISMAIL** R/o. H.No. 3-5-248, Tatiguda, Adilabad, T.G., I lost my original Passport No. **H4562641** Date of Issue 23-07-2009, Date of expiry 23-07-2019 and the same has been lost by me on 02-08-2024 at Tamsi Bus stand Adilabda while I was there to take xerox copies If anybody found please Contact No. **94914 61742**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంథెర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఒకే కుటుంబం .. ఒకే వార్డు

కుంటాల, ఆగస్టు 20 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం అన్ని పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితా తయారు చేసి లిస్టులో కుటుంబ సభ్యులంతా వరుస క్రమంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో ఎంఏ రహీం అన్నారు. మంగళవారం కుంటాలలో పంచాయతీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం

కుంటాల, ఆగస్టు 20: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ అన్నారు. మంగళవారం కుంటాలలో బస్టాండ్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ తీశారు. డిప్యూటీ తహసీల్దార్ నరేశ్ గౌడ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేటి భారత్ బంద్ కు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోరాట సమితి అధ్యక్షుడు మగ్గిడి దిగంబర్, ఉపాధ్యక్షుడు మట్ట దిగంబర్, కార్యదర్శి రాజ్‌కుమార్, గంగాధర్ జగదీశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

లోకేశ్వరం, ఆగస్టు 20 : లోకేశ్వరం మండలం ధర్మోరా గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు రూ. 2 లక్షల 40 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ సంజీవ్ రెడ్డి, సాయేందర్ పాల్గొన్నారు.

ఎంపీ నగేశ్‌కు సన్మానం

ఇంద్రవెల్లి, ఆగస్టు 20 : ఇంద్రవెల్లి మండలానికి చెందిన సార్‌మేడి, మెస్రం వంశీయులు మంగళవారం ఆదిలాబాద్‌లో ఎంపీ నగేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇంద్రవెల్లిలో కుమ్రం భీం విగ్రహం ఏర్పాటు పనుల గురించి వివరించారు. స్పందించిన ఎంపీ నగేశ్ మాట్లాడుతూ కుమ్రం భీం విగ్రహ ఏర్పాటు నిర్మాణ పనులకు తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఇక్కడ కేస్లాపూర్ సార్‌మేడి, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, నర్సాపూర్ సార్‌మేడి కోట్నాక్ దేవ్‌షావ్, సూర్యరావ్, మెస్రం నాగ్‌నాథ్, సాగర్ ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

లక్ష్మణచాంద, ఆగస్టు 20 : లక్ష్మణచాందకు చెందిన రూబెన్(37) అదృశ్యమైనట్లు ఎస్ఐ సుమలత తెలిపారు. ఆమె వివరాల ప్రకారం.. రూబెన్ తన భార్యతో బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. అనంతరం అతడు తిరిగి రాలేదు. దాంతో అతని భార్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దివ్యాంగులకు సదరమ్ వైద్య పరీక్షలు

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 20 : నిర్మల్‌లోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం సదరమ్ శిబిరం నిర్వహించారు. సదరమ్ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న శారీరక వైకల్యం ఉన్న 66 మంది దివ్యాంగులకు వైద్యులు పరీక్షలు చేశారు.కార్యక్రమంలో వైద్యులు ముఖేశ్, స్రవంతి, ప్రీతమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం జన్ మన్‌పై వీడియో కాన్ఫరెన్స్

ఎదులాపురం, ఆగస్టు 20 : కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అన్ని రాష్ట్రాల కలెక్టర్లతో పీఎం జన్ మన్ స్కీం ఇంప్లిమెంటేషన్ పీవీటీజీ కార్యక్రమాలపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసీ నుంచి కలెక్టర్ రాజర్షి షా పీఎం జన్ మన్ కార్యక్రమంపై డైరెక్టర్ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించ తలపెట్టిన మెగా ఈవెంట్ ప్రాజెక్ట్ ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రైనీ కలెక్టర్ అభ్యిగాన్ మాలవియ, ఏపీవో పీవీటీజీ ఐటీడీఏ మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నలుగురి బైండవర్

నార్నూర్, ఆగస్టు 20 : నాటుసారా తయారు చేయవద్దని తహసీల్దార్ జాడి రాజలింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సుంగపూర్, భీంపూర్, తాడిహత్నూర్ గ్రామాలకు చెందిన నలుగురిని తహసీల్దార్ ఎదుట ఎక్సైజ్ శాఖ ఉట్నూర్ సీఐ పవార్ రూప్‌సింగ్ బైండోవర్ చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆశన్న, కానిస్టేబుల్ సరిత, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్,